క్లుప్తంగా

శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే చర్యలు



సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): ఎస్ఎస్‌పురం పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఎస్‌పురం పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ హెచ్చరించారు. ఆదివారం స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లకు స్టేషన్ ప్రాంగణంలో ఆయన కౌన్సెలింగ్ ఇచ్చారు. షీటర్లపై పోలీసుల నిత రంతర నిఘా ఉంటుందన్నారు. వారు సత్ప్రవ ర్తతో వారి కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలన్నారు. అలాకాదని వారు ఎవ్వైనా చట్ట వ్యతిరేక చర్యలకు ప్పాడినట్లు తమ దృష్టికి వస్తే ఎట్టిపరిస్థితుల్లో ఉపెక్షించేది లేదని ఆయన హెచ్చరించారు.

అలరించిన సినీ సంగీత విభావరి



విజయవాడ కల్చరల్: సినీ నిర్మాత, దర్శకుడు, నటుడు కృష్ణ జయంతి సందర్భంగా స్వరార్చన సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యం లో గాంధీనగర్‌లోని కౌతా పూర్ణానందం కళావే దికమీద ఆదివారం నిర్వహించిన సినీ సంగీత విభావరి అలరించింది. గాయకుడు కే డేవిడ్ రాజు ఆధ్వర్యంలో గాయకులు శ్యాంప్రసాద్, ఆదిరాల జయప్రభ, బ్రహ్మం, శ్రీనివాసరావు కంచి మల్లీశ్వరి, జీ మల్లీశ్వరి తదితరులు కృష్ణ నటించిన సినిమాల్లోని పాటలను ఆలపిం చారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మహానటి సావిత్రి సంక్షేమ సంఘం వ్యవస్థాపకురాలు పరుచూరి విజయలక్ష్మి మట్లాడుతూ తెలుగు సినిమా చరిత్రలో సాహసమే ఊపిరిగా జీవిం చిన నటుడు కృష్ణ అని అభివర్ణించారు. ఆయన నటించిన ఏన్నో పాత్రలు చరిత్ర సృష్టించినట్లు తెలిపారు. అనంతరం సాంస్కృతిక సంస్థల నిర్వాహకుడు డీజే రామును నిర్వాహకులు సత్కరించారు. జయంతి వేడుకల్లో సాహితీ సంస్థల ప్రతినిధులు చింతకాయల చిట్టిబాబు, ప్రసూనా రామన్, బీవీ వీరభద్రరావు, కే రాజు పాల్గొన్నారు.

దుర్గమ్మ సన్నిధిలో కూచిపూడి నృత్య ప్రదర్శన



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలా ద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మ సన్నిధిలో ఆది వారం హైదరాబాద్‌కు చెందిన శ్రీచిన్న జీయర్ స్వామి నృత్య కళాక్షేత్రానికి చెందిన కళాకా రులు కూచిపూడి నృత్యప్రదర్శన ఇచ్చారు. ఆలయ ప్రాంగణంలోని కళావేదికపై నృత్యా చార్య జి.పవన్‌కుమార్ ఆధ్వర్యంలో 22 మంది కళాకారులు నృత్య ప్రదర్శన ఇచ్చారు. పంచ హారతుల సేవ అనంతరం ఆలయ ప్రాంగణం లో జరుగుతున్న నృత్య ప్రదర్శనను భక్తులు ఆద్యంతం ఆసక్తిగా వీక్షించారు. నృత్య ప్రద ర్శన అనంతరం శిష్య బృందానికి అమ్మవారి దర్శనం కల్పించి ఆలయ అధికారులు ప్రసా దాలను అందజేశారు.

దుర్గమ్మ సన్నిధిలో సూర్యోపాసన సేవ



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): లోక కల్యాణార్థం, సర్వ మానవాళికి సంపూర్ణ ఆరో గ్యాన్ని కాంక్షిస్తూ ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో ఆదివారం సూర్యోపాసన సేవ నిర్వహించారు. అమ్మవారి ఆలయ ప్రాంగ ణంలోని రాజగోపురం వద్ద ఆలయ అర్చ కులు సూర్య భగవానుడి చిత్రపటానికి పూల మాల వేసి పూజలు నిర్వహించారు. అనం తరం సూర్య నమస్కారాలు, సూర్యోపాసన సేవ నిర్వహించగా, పలువురు ఉభయదా తలు, భక్తులు సేవలో పాల్గొన్నారు. సూర్య భగవానుడిని ఆరాధించడం ద్వారా మాన వుడికి ఆరోగ్యం సిద్ధిస్తుందని ఆలయ అర్చ కులు తెలిపారు. అనంతరం భక్తులకు రవ్వకేసరి ప్రసాదం పంపిణీ చేశారు. ఇంద్రకీ లాద్రిపై ఆదివారం శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్లకు పలు ఆర్జిత సేవలను నిర్వహించారు. తెల్లవారుజామున ఖడ్గమాలార్చన, ఉదయం 7.30 గంటలకు లక్ష కుంకుమార్చన, శ్రీచక్రన వార్చన, శాంతి కల్యాణం, చండీహోమం, నవగ్రహ హోమం, మృత్యుంజయ హోమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున ఉభయదాతలు పాల్గొన్నారు. ఆయా ఆర్జిత సేవల్లో పాల్గొన్న ఉభయదాతలకు ప్రత్యేక క్యూలైన్ మార్గం ద్వారా అమ్మవారి దర్శనానికి అనుమతించారు.

బాబోయ్ కోతులు



మారుతీనగర్‌లోని ఇంటిపై కోతులు

- మారుతీనగర్‌లో సమస్య తీవ్రం
- రోడ్డుపైకి రావాలంటేనే హడలిపోతున్న జనం



వీధి కుక్క కరవటంతో వ్యాక్సిన్ వేయించుకుంటున్న మేఘసాయి



మధురానగర్(విజయవాడసెంట్రల్): 26వ డివిజన్ మారుతీనగర్‌లో కోతులు బెడద తీవ్రంగా ఉంది. కోతులు కాల్వగట్టు రోడ్డులోని ఇళ్ల పైకి చేరుకుని ఆ ఇళ్లను పీకి పందిరి వేస్తున్నాయి. కొన్ని కోతులు ఇళ్ల లోకి చేరుకుని సామాన్లు ఎత్తుకు పోతున్నాయి. ఇక రోడ్డుపై నడిచే వారి వద్ద నుంచి అందినకాడికి లాక్కుని పరారవుతున్నాయి. ఒకవేళ చేతిలోని పం డ్లు, కూగాయలు వాటికి ఇవ్వకపోతే మీద పడి రక్కుతున్నాయి. దీంతో ఆ ప్రాంత వాసులు రోడ్డు పైకి రావాలంటేనే హడలిపోతున్నారు.

పలువురిపై దాడి

ఇటీవల అనిల్ అనే ఉద్యోగి క్యారియర్ పట్టుకుని వీధిలో వెళుతుండగా కోతులు చేతిలోని క్యారియర్ లాక్కోవటంతో పాటు అతడిపై దాడి చేసేందుకు సైతం ప్రయత్నించాయి. అలాగే ఇటీవల ఇక్కడ పనిచేసే ఒక మహిళ వెంటపడి చేతిలోని కవర్లు ఎత్తుకుపోయాయి. ఈ క్రమంలో సదరు మహిళకు స్వల్పగాయాలు అయ్యాయి. ఇంత జరుగుతున్నా కోతుల నియంత్రణకు అధికారులు కనీసం చర్యలు తీసుకోవటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే ఈ విషయమై అధికారులు, స్థాని ప్రజాప్ర తినిధుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ ఫలితం లేదని స్థానికులు వాపోతున్నారు.

వీధి కుక్కలతోనూ సమస్య

ఒక వైపు కోతులతో ఇబ్బంది పడుతుండగా ఇదే ప్రాంతంలో వీధి కుక్కలు సైతం ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఆదివారం నోబుల్ స్కూల్ రోడ్డులో పీ మేఘసాయి అనే విద్యార్థిని ఓ కుక్క వెంటపడి తరిమి మరీ కరిచింది. దీంతో మేఘసాయి సమీపంలోని పట్టణ ఆరోగ్యకేంద్రం లో వ్యాక్సిన్ వేయించుకున్నాడు. ఇక్కడ రోడ్డుపై నడవాలంటేనే వీధి కుక్కల వల్ల భయంగా ఉందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధి అధికారులు, పాలకులు స్పందించి 26వ డివిజన్‌లో కోతులు, వీధి కుక్కల బారి నుంచి ప్రజలను కాపా డాలని కోరుతున్నారు.

వీధి కుక్క కరిచింది



నేను రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్నాను. ఇంతలో ఒక వీధి కుక్క భయంకరంగా అరుస్తూ వెంటపడి మరీ కరిచింది. నేను పారి పోయేందుకు ప్రయత్నించి నప్పటికీ వీధి కుక్క బారిన పడక తప్పలేదు. ఇప్పటికే ఈ ప్రాంతంలో పలువురిని వీధి కుక్కలు కరిచాయి.

– పీ మేఘసాయి, మారుతీనగర్

వంచనకు కేరాఫ్ కూటమి ప్రభుత్వం

- విలువలు, విశ్వసనీయతకు మారుపేరు వైఎస్సార్ సీపీ
- మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు



మధురానగర్(విజయవాడసెంట్రల్): వైఎస్సార్ సీపీ పాలన విలువలు, విశ్వసనీయతకు మారు పేరుగా నిలవగా.. కూటమి ప్రభుత్వ ఏడాది పాలన మోసం, వంచనకు కేరాఫ్‌గా మారిందని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ సెంట్రల్ నియోజక వర్గం సమన్వయకర్త మల్లాది విష్ణు ఆదివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. వైఎస్సార్ సీపీ అధికా రంలోకి వచ్చిన ఏడాదిలోనే అప్పటి సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయటంతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలకు నవరత్నాలు అని పేరు పెట్టి ఒక క్యాలెండర్ ఇచ్చి మరీ పథకాలు అమలు చేశారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్నా అభివృద్ధి, సంక్షేమం కానరావటం లేదని తెలిపారు.

సూపర్ సిక్స్ ఏది బాబూ?

ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ పేరిట హామీలను గుప్పించి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు సూపర్ సిక్స్ పేరు కూడా ఎత్త టం లేదని మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందన ఇస్తామంటూ ప్రగల్భాలు పలికిన చంద్ర బాబు కనీసం ఇంట్లో ఒక్క విద్యార్థికి కూడా ఇంత వరకు తల్లికి వందనం ఇవ్వలేదన్నారు. విద్యుత్ చార్జీలు పెంచబోమని చెప్పిన చంద్రబాబు ఏడాది లోపే చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపారని తెలిపారు. ఇక ఉచిత బస్సుల ఊసేలేదని.. ప్రజ లను మోసం చేసిన కూటమి ప్రభుత్వాన్ని నిలదీ యాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు.

ఉచిత ఇళ్లు ఏవి బాబూ..

వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో సెంట్రల్ నియోజకవర్గంలో మొదటిదశలో 15వేల మందికి ఇంటి స్థలాలు మంజూరు చేశామని, అందులో 2,157 ఇళ్లు జగన్‌మో హన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో పూర్త య్యాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది గడిచినా 2,157 ఇళ్లను లబ్ధిదా రులకు అందజేయకుం డా ఆయా ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు క ల్పించకుండా పేదలకు సొంత ఇంటి కలను దూరం చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాం లో 8,504 మందికి అమరావతిలో లేఔట్ చేసి స్థలాలు కేటాయించి, వాళ్లందరికీ ఒక భరోసా క ల్పించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అమరావతిలో పేదలు ఉండకూడదని ఇం టి స్థలాలు ఇవ్వకుండా రద్దు చేశారని తెలిపారు. వారందరికీ సమాధానం చెప్పాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.

సెంట్రల్‌లో 30 వేల మందికి నష్టం

కూటమి ప్రభుత్వానికి ఓటు వేయటం వల్ల సెం ట్రల్ నియోజకవర్గంలో 30వేల మందికి నష్టం జరి గిందని మల్లాది విష్ణు పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో అమ్మ ఒడి, రైతు భరోసా, కాపు నేస్తం , విద్యాదీవెన తదితర పథకాల ద్వారా ఏడాదిలో 30వేల మందికి రూ.కోట్లను నేరుగా వారి ఖాతాలలో జమ చేసినట్లు తెలిపారు. ఈ ప్రభుత్వం లో కనీసం ఒక్క పథకం అయినా అమలు చేశారా అని ప్రశ్నించారు.

4న తరలి రావాలి

కూటమి పాలనలో నష్టపోయిన ప్రజలు, బాధి తులు ఈ నెల 4వ తేదీన ధర్నా చౌక్‌లో తలపెట్టిన నిరసన ర్యాలీకు తరలి రావాలని మల్లాది విష్ణు కోరారు. ఆరోజు ఉదయం 9.30 గంటలకు ధర్నా చౌక్ నుంచి ర్యాలీగా బయలుదేరి తహసీల్దార్ కార్యాలయంలో శాంతియుతంగా వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు.

ప్రతిభగల విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు



విద్యార్థినికి ఆర్థిక సాయం చేస్తున్న సంస్థ ప్రతినిధులు

పాయకాపురం(విజయవాడరూరల్): పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 20 మంది విద్యార్థులకు స్పందన సేవా సమితి నిర్వాహకులు ప్రోత్సాహక నగదు బహుమతి, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఆదివారం పాయకాపురంలో స్పందన సేవా సమితి కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో నగదు ప్రోత్సహకాలు, జ్ఞాపికలు అందజేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రిటైర్డు ఎంఈఓ ఒంగోలు రాజు మాట్లాడుతూ ప్రతిభగల విద్యార్థులకు స్పందన సేవా సమితి అందజేస్తున్న సహాయ సహకారాలు అభినందనీయమన్నారు. అనంతరం కేన్సర్‌తో బాధపడుతున్న పేద మహిళకు రూ.5వేలు, మరో పేద మహిళకు రూ.5వేల సహాయాన్ని అందజే శారు. యోగాంధ్రప్రదేశ్‌లో భాగంగా చిన్నారుల విన్యాసాలు ఆహూతులను అలరించాయి. కార్యక్ర మంలో స్పందన సేవా సమితి ఫౌండర్ ఇమ్మానేని కృష్ణప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఎం. సాంబశివ రావు, లీగల్ అడ్వైజర్, యోగా మాస్టర్ నరసింహ మూర్తి, భారత వర్ష పుస్తక రచనతో ప్రపంచ రికార్డు సాధించిన పూలబాల వెంకట్ ప్రసాద్ పాల్గొన్నారు.

సత్యవతి కథలు వాస్తవ జీవిత దర్పణాలు



కథాసంధి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రసేన్, వేదికమీద సత్యవతి

విజయవాడ కల్చరల్: పీ సత్యవతి కథలు వాస్తవ జీవిత దర్పణాలు అని కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యుడు ప్రసేన్ అన్నారు. సాహిత్య అకాడమీ ఆధ్వ ర్యంలో కథాసంధి కార్యక్రమంలో భాగంగా మొగ ల్రాజపురంలోని శిఖరా స్కూల్లో ఆదివారం సత్యవ తితో ముఖాముఖి ఆమె సాహిత్య ప్రయాణం అం శంగా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ సత్యవతి తన చుట్టూ మహిళలపై జరుగుతున్న అన్యాయాలను తన వాదనను బలంగా వినిపించారన్నారు. చెప్పద లచుకున్న విషయాన్ని సూటిగా చెబుతారన్నారు.

'కుటుంబం నుంచే నా కథలకు ప్రేరణ'

సత్యవతి మాట్లాడుతూ 'కుటుంబం నుంచే నా కథలకు ప్రేరణ కలిగింది' అని పేర్కొన్నారు. సమా జంలో జరుగుతున్న అనేక సంఘటనలే నా కథలకు ప్రేరణ అన్నారు. ఆ సంఘటనలే ప్రేరణ కలిగించా యన్నారు. తన సాహిత్య జీవితానికి గ్రంథా లయాలు పునాదులన్నారు. తన కథలను పాఠకులు ఆదరించారన్నారు. ఆమె రాసిన కథలలోని పాత్ర లను వాటి నేపథ్యం వినిపించారు. ప్రేక్షకులు అడి గిన ప్రశ్నలకు తన దైన రీతిలో సమాధన మిచ్చారు. కార్యక్రమంలో శ్రీశ్రీ ప్రింటర్స్ అధినేత విశ్వేశ్వర రావు, విద్యావేత్త బండ్ల మాధవరావు, యువ కవి అనిల్ డ్యానీ, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత ఖాదర్‌మొహిద్దీన్‌తోపాటు నగరానికి చెం దిన పలువురు సాహితీవేత్తలు పాల్గొన్నారు.

గురు సంప్రదాయం విశిష్టమైనది



సంగీత విద్వాంసులు రంగాచార్యులను సత్కరిస్తున్న నిర్వాహకులు

విజయవాడ కల్చరల్: గురు సంప్రదాయం విశిష్టమై నదని సంగీత విద్వాంసుడు, వాగ్గేయకారుడు శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల బుచ్చయ్యాచార్యులు అన్నారు. హరిద్రా మ్యూజిక్ అకాడమీ మూడో వార్షికోత్సవం సందర్భంగా సంగీత కార్యక్రమాలు, విఖ్యాత సంగీత విద్వాంసుడు డాక్టర్ ఎన్‌సీ రంగా చార్యులు ఆత్మీయ సత్కార కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సంగీత కళాకారులకు నిత్యసాధన అవసరమన్నారు. సత్కార గ్రహీత గురించి మాట్లాడుతూ రంగాచార్యులు సంగీత కుటుంబా నికి చెందినవారన్నారు. సంగీత విద్వాంసుడు మల్లాది సూరిబాబు మాట్లాడుతూ హరిద్రా మ్యూజిక్ అకాడమీ విలువలతో కూడిన కార్యక్ర మాలు నిర్వహిస్తోందన్నారు. సత్కార కార్యక్రమం లో సంగీత విద్వాంసుడు పోపూరి గౌరీనాథ్, హరి బాబు విజయవాడ ఆకాశవాణి సంచాలకులు వెం కటేశ్వర్లు శాస్త్రీయ సంగీత విలువలు అంశంగా మాట్లాడారు. అనంతరం నిర్వాహకులు రంగా చార్యులును ఘనంగా సత్కరించారు. సంస్థ నిర్వా హకులు రాజు, తుషార పూర్ణవల్లి నిర్వహించారు. ఉదయం, సాయంత్రం జరిగిన కార్యక్రమంలో హరిద్రా మ్యూజిక్ అకాడమీ విద్యార్థులు సంప్ర దాయ కీర్తనలను ఆలపించారు.

అధిక రసాయన ఎరువులతో భూమి కలుషితం

పెనమలూరు: అధిక మోతాదులో రసాయన ఎరు వులు వాడటంతో భూమి కలుషితంగా మారుతుం దని ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రేవతి అన్నారు. గోసాలలో ఆదివారం విక సిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని సూచిం చారు. భూసారాన్ని పెంచటానికి పచ్చిరొట్ట ఎరు వులు వినియోగించాలని అన్నారు. భూసార పరీక్షల ఫలితాల ఆధారంగానే ఎరువుల యాజమాన్యం చేప ట్టాలన్నారు. పురుగుల మందులు కూడా తగ్గించి అవశేష రహిత పంట ఉత్పత్తులు పొందాలని తెలిపారు. ఉయ్యూరు శాస్త్రవేత్త శైలజారాణి మాట్లా డుతూ ఉద్యాన పంటల్లో తెగుళ్ల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల పథకలు వివరించారు. ఈ కార్యక్రమం లో ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ నరసింహారావు, ఉద్యాన అధికారి చందుజోసెఫ్, ఏవో శ్రీనివాస్, పలువురు పాల్గొన్నారు. ఇఫ్కో ఆధ్వర్యంలో డ్రోన్ వినియోగం పై రైతులకు అవగాహన కల్పించారు.

తైక్వాండో రాష్ట్ర స్థాయి పోటీలకు అక్క, తమ్ముడు ఎంపిక



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన చిన్మయి, ప్రశాంత్‌తో కోచ్

గన్నవరం: తైక్వాండో రాష్ట్ర స్థాయి పోటీలకు గన్న వరానికి చెందిన ఇరువురు విద్యార్థులు ఎంపికై నట్లు జిల్లా కోచ్ పి. గౌరిశంకర్ ఆదివారం ఒక ప్రక టనలో తెలిపారు. విజయవాడలోని ఆంధ్ర లయోలా కళాశాల ఇండోర్ స్టేడియంలో నిర్వహిం చిన ఉమ్మడి కృష్ణా జిల్లా స్థాయి సెలక్షన్స్‌కు 350 మంది క్రీడాకారులు హాజరైనట్లు పేర్కొన్నారు. ఈ పోటీల్లో గన్నవరం జెడ్పీ బాలికల హైస్కూల్ విద్యార్థిని మానికొండ సాయిసత్య చిన్మయి అండ ర్-17 విభాగంలో కాంస్య పథకం సాధించినట్లు తెలిపారు. ఆమె సోదరుడైన మానికొండ సాయి ప్రశాంత్ అండర్- 14 విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారని పేర్కొన్నారు. వీరి ప్రతిభను గుర్తిం చిన సెలక్టర్లు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసిన ట్లుగా తెలిపారు. ఈ నెల 9 నుంచి 11వ తేదీ వరకు అనంతపురం జిల్లా తాడిపత్రిలో జరిగే పోటీల్లో ఉమ్మడి కృష్ణా జిల్లా తరఫున ఇరువురు ప్రాతినిధ్యం వహించనున్నట్లు వివరించారు.

సుస్వరాల రాజా ఇళయరాజా



విజయవాడ కల్చరల్: సుస్వరాల రాజా ఇళయ రాజా అని ఐటీసీ విశ్రాంత అధికారి బీవీ వీరభ ద్రరావు అన్నారు. సురభి ఈవెంట్స్, తాళ్ మ్యూజిక్స్ ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని హనుమంతరాయా గ్రంథాలయంలో సినీ సం గీత దర్శకుడు ఇళయరాజా 82వ జన్మదిన వేడుకలు, సినీ సంగీత విభావరి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వీర భద్రరావు మాట్లాడుతూ స్వయంకృషితో ఉన్నత శిఖరాలకు చేరుకున్న సంగీత దర్శకుడు ఇళయరాజా అని అభివర్ణించారు. విశ్రాంత పోలీస్ అధికారి కే డేవిడ్‌రాజు మాట్లాడుతూ ఇళయరాజా తెలుగు సినిమాలలో అనేక మధు రమైన గీతాలకు సంగీతం అందించినట్లు తెలి పారు. సురభి సంస్థ నిర్వాహకుడు కామినేని ఉమాశంకర్ సంస్థ ద్వారా నూతన గాయకు లకు వేదిక కల్పిస్తున్నట్లు తెలిపారు. గాయనీ గాయకులు పలు తెలుగు చిత్ర గీతాలను ఆల పించారు. కార్యక్రమంలో తెలుగు కళా వాహిని అధ్యక్షుడు చింతకాయల చిట్టిబాబు, గాయకుడు ఆదిరాల జయప్రభ, నరసింహారావు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అదానీప్రదేశ్‌గా మారుస్తున్న కూటమి ప్రభుత్వం

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబూరావు



సమావేశంలో మాట్లాడుతున్న బాబూరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ప్రతిపక్షంలో ఉండగా స్మార్ట్ మీటర్లు పగులగొట్టాలని పిలుపుని చ్చిన టీడీపీ.. అధికారంలోకి రాగానే నివాస గృహా లకు ప్రీపెయిడ్ మీటర్లు బిగించాలని ఆదేశాలు జారీ చేయడం సిగ్గుచేటని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సీహెచ్ బాబూరావు మండిపడ్డారు. ఆదివారం జిల్లా సీపీఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో దోనేపూడి కాశీనాథ్‌తో కలిసి బాబూరావు మీడియాతో మాట్లాడారు. కేం ద్రంలోని బీజేపీ, ప్రధాని మోదీ అండతో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అదానీప్రదేశ్‌గా మార్చేస్తోంద న్నారు. రాబోయే రోజుల్లో విద్యుత్ పంపిణీ సంస్థ లను సైతం అదానీ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చేస్తారన్నారు. ఇప్పటికే విద్యుత్ ప్రధాన కార్యాలయం విద్యుత్ సౌదా నందు అదానీ కార్యాలయాన్ని ప్రారంభించారని, గోడౌన్ ఏర్పాటు చేశారన్నారు. విద్యుత్ రంగాన్ని ధారా దత్తం చేస్తున్నారని ధ్వజమెత్తారు. నివాస గృహా లకు స్మార్ట్ మీటర్లు బిగించాలని ఏపీసీపీడీసీఎల్ విడుదల చేసిన ఆదేశాల కాపీలను ప్రదర్శించారు. తెలుగువారి ఖ్యాతి విశ్వవ్యాపితం చేస్తున్నామని, మహానాడులో గొప్పలు చెప్పిన టీడీపీ నేతలు నేడు అదానీ దోపిడీని రాష్ట్రవ్యాప్తం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. హామీలను అమలు చేయని కూటమి... ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా ఇళ్లకు అదానీ ప్రీపెయిడ్ విద్యుత్ స్మార్ట్ మీటర్లను కానుకగా ఇస్తోందని ఎద్దేవా చేశారు. స్మార్ట్ మీటర్ల వలన రూ. 25 కోట్ల అదనపు భారం పడుతుంద న్నారు. ఒక్కో మీటర్ నిర్వహణకు సుమారు రూ. 13 వేలు ఖర్చవుతుందన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు ముందుగా విద్యుత్ బిల్లులు చెల్లించడం వలన అదనపు భారం పడుతుందని, రీచార్జి చేయకపోతే సరఫరా నిలిపివేస్తారన్నారు. అందు వల్ల వీధి వీధినా రాజకీయాలకు అతీతంగా ప్రజలు ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. దీనిపై సీపీఎం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం, కరపత్రాల పం పిణీ , స్టిక్కర్ల పంపిణీ, ప్రత్యక్ష ప్రతిఘటన ద్వారా ప్రజలకు అండగా నిలుస్తామన్నారు.

రేషన్.. పరేషాన్!



భవానీపురం ఊర్మిళానగర్‌లో రేషన్ దుకాణం వద్ద బారులుతీరిన లబ్ధిదారులు



సర్వర్ మొరాయించడంతో రేషన్ దుకాణం బయటే వేచి ఉన్న కార్డుదారులు

రేషన్ కోసం పేదలు పరేషాన్ అవుతున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు కొత్త కష్టాలు తెచ్చి పెట్టింది. ఎండీయూ వాహనాలు రద్దు చేసి పాత పద్ధతిలో రేషన్ దుకాణాల్లో నిత్యావసరాల పం పిణీని ఆదివారం నుంచి ప్రారంభించింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో కార్డుదారుల ఇంటికే ఎండీయూ వాహనాలు వచ్చి రేషన్ బియ్యం అందించారు. దీంతో వృద్ధులు, వికలాం గులు, నడవలేనివాళ్లు, అనారోగ్యంతో ఉన్న వాళ్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రేషన్ బియ్యం పొందారు. ఇప్పుడు వాహనాలు లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో రేషన్ దుకా ణాల వద్దకు వెళ్లాల్సి వస్తోంది. తొలిరోజే నగరంలోని అనేక ప్రాంతాల్లో సర్వర్ పనిచేయక ప్రజలు అవస్థలు పడ్డారు. రేషన్ దుకాణాల వద్ద పడిగాపులు కాయాల్సి వచ్చింది. వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. – సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ



విద్యాధరపురం చెరువు సెంటర్‌లో రేషన్ తీసుకెళ్తున్న వృద్ధుడు



రామలింగేశ్వరనగర్‌లో సర్వర్ పని చేయక వేచి ఉన్న మహిళలు



కృష్ణలంకలో ఇబ్బందిపడుతూ రేషన్ తెచ్చుకుంటున్న వృద్ధులు



జక్కంపూడి కాలనీలో బురదరోడ్డులో రేషన్ బియ్యం తీసుకెళ్తున్న మహిళ

యోగా శిక్షణ ప్రారంభం



పెనమలూరు: చోడవరం గ్రామంలో ఆదివారం యోగా శిక్షణ శిబిరాన్ని ప్రారం భించారు. గోసాలకు చెందిన శ్రీవెంకటేశ్వర యోగా సేవా కేంద్రం ఆధ్వర్యం లో చోడవరం శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ఉచిత యోగా శిబిరాన్ని శిఖాపల్లి సుబ్బారావు ప్రారంభించారు. యోగాచార్యులు నేరెళ్ల తులసీకృష్ణ మాట్లాడుతూ యోగా చేయటం వలన నిత్య యవ్వనంగా ఉంటారన్నారు. ప్రతి రోజూ ఉదయం 5 గంటల నుంచి 7 గంటల వరకు యోగా శిక్షణ ఇస్తా మన్నారు. 28 రోజుల పాటు జరిగే శిక్షణలో ఆసక్తిగా ఉన్న వారు యోగా నేర్చు కోవచ్చని సూచించారు.